క్లుప్తంగా

'మహాలక్ష్మి' పథకాన్ని సవరించాలి



మోపాల్/సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు కల్పించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని సవరించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్‌చేశారు. ఈమేరకు బుధవారం వారు మోపాల్, సిరికొండ మండలకేంద్రాల్లో తహసీల్దార్లు ఖాజా ఖుద్బుద్దీన్, రవీందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. పేదలకు మాత్రమే ఉచిత ప్రయాణం అవకాశాన్ని కల్పించాలన్నారు. ఉపాధి కరువైన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలన్నారు. నాయకులు మహేష్, ప్రశాంత్, గంగాప్రసాద్, సుధాకర్, ఉదయ్‌కిరణ్, రాజగోపాల్, మహిపాల్, సాయి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ అన్నం సాయిలు అన్నారు. మండలంలోని ధర్మారం (ఎం) గ్రామంలో బుధవారం 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రపథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పొలాల్లో డ్రోన్‌ల ద్వార ఎరువుల పిచికారి గురించి వివరించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేసి, నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కాలేజీని అప్‌గ్రేడ్ చేయాలి



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌ను ఇంజినీరింగ్ కాలేజీగా అప్‌గ్రేడ్ చేయాలని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. నగరంలో బుధవారం సంఘ నాయకులు విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ లేకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే జిల్లాకు ఒక ఇంజినీరింగ్ కాలేజీని మంజూరు చేస్తే, వారికి మేలు జరుగుతుందన్నారు. నాయకులు తిరుమలేశ్, రోహన్, మహేష్, తిలక్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి



సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వడ్డెర కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరారు. కాలనీవాసులు రూరల్ ఎమ్మెల్యేను కలిసి, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు తెలిపారు. నాయకులు గౌస్, ఎల్లయ్య, శ్రీధర్, బుచ్చన్న, జగన్, సంఘం సభ్యులు దుర్గయ్య, శ్రీనివాస్, సుమన్, ఒడ్డెన్న పాల్గొన్నారు.

యోగా పోటీల్లో ప్రతిభ



నిజామాబాద్‌నాగారం: అస్సాం రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి సబ్ జూనియర్, జూనియర్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నగరంలోని విజయ్ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ చాటారు. 4వ తరగతి విద్యార్థి జి సి చెరూబా అమరీస్ సబ్ జూనియర్ విభాగంలో ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే వరంగల్‌లో ఇటీవల రాష్ట్ర ఓపెన్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌సిప్ పోటీలు నిర్వహించగా జూనియర్ విభాగంలో విజయ్ హైస్కూల్ 7వ తరగతి విద్యార్థి బి అద్వైత్‌రావు కాంస్యపతకాన్ని సాధించారు. దీంతో బుధవారం విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకురాలు అమృతలత విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

బాల్కొండ: మండలంలోని బోదేపల్లి గ్రామపరిధిలో చిట్టాపూర్ వరకు రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా కాపాడాలని పలువురు గ్రామస్తులు తహసీల్దార్ శ్రీధర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు ఏర్పాట్లు పూర్తి

- నగరంలో నిత్యం 8డివిజన్లలో సభలు
- ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

నిజామాబాద్‌నాగారం: ప్రజాపాలనకు నగర మున్సిపల్‌శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 28నుంచి జనవరి 6వరకు ఆరు గ్యారంటీల పథకాలకు అర్హుల నుంచి ప్రతినిత్యం సంబంధిత అధికారులు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇందుకోసం నగరంలోని 60 డివిజన్లల్లో ప్రత్యేకంగా అధికారులను నియమించారు. వీరిపైన టీమ్ అధికారులను సైతం నియమించారు. ప్రతినిత్యం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే దరఖాస్తు ఫారాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బందితో ఇంటింటికి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

అర్హులు వీరే..

తెల్లరేషన్‌కార్డు ఉన్న వారు అందరూ ఈ (మహాలక్ష్మి, రైతుభరోసా, గృహాజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత) ఆరు స్కీంలకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఈమేరకు నగరంలోని 60 డివిజన్లలోగల ఆయా కాలనీల్లో ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అర్హులు తమకు కావాల్సిన పథకం, వివరాలను ఫారంలో నింపి కౌంటర్లలో ఇచ్చి రశీదు తీసుకోవాలి. ఒక ఇంటికి ఒకే దరఖాస్తు నింపాలి. అందులోనే 6 గ్యారంటీలకు సంబంధించిన వివరాలు ఉంటాయి. 100మందికి ఒక కౌంటర్ చొప్పున ఏర్పాట్లు చేశారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.



నగరంలో ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేస్తున్న సిబ్బంది

నగరంలో షెడ్యూల్..

ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు మరింత అవగాహన కల్పించడానికి మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ఆధ్వర్యంలో ప్రతినిత్యం 8 వార్డుల్లో ప్రత్యేకంగా సభలు సైతం నిర్వహించనున్నారు.

- 28న (గురువారం) నగరంలోని 01, 02, 04, 08, 10, 26, 31, 39 డివిజన్లలో వార్డు సభలు జరుగుతాయి. ఇందులో ఆయా డివిజన్ల ప్రత్యేక అధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తారు. దరఖాస్తులు స్వీకరిస్తారు.
- 29న శుక్రవారం 03, 05, 9, 11, 15, 32, 40, 46 డివిజన్లు
- 30న శనివారం 06, 12, 16, 41, 47, 52, 18, 27 డివిజన్లు
- 2న మంగళవారం 07, 13, 17, 19, 28, 42, 48, 53 డివిజన్లు
- 3న బుధవారం 14, 20, 22, 35, 43, 49, 54, 56 డివిజన్లు
- 4న గురువారం 21, 23, 29, 36, 44, 50, 55, 57 డివిజన్లు
- 5న శుక్రవారం 24, 30, 33, 37, 45, 51, 58, 60 డివిజన్లు
- 6న శనివారం 25, 34, 38, 59 డివిజన్లు

వందశాతం దరఖాస్తులు స్వీకరించాలి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి
- ప్రజాపాలన ఏర్పాట్లపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమంలో నిర్ణీత గడువులోగా వందశాతం దరఖాస్తులు వచ్చేలా అధికారులు కృషి చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. డిచ్‌పల్లిలోని మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజాపాలన అమలు, నిర్వహణ ఏర్పాట్లపై రూరల్ నియోజకవర్గంలోని వివిధ శాఖల మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజాపాలన' అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా ఈ నెల 28 నుంచి జనవరి 6వరకు నిర్వహించనున్న ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆరు గ్యారంటీల అమలు కోసం దరఖాస్తు ఫారాలను ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఒక రోజు ముందుగానే అందజేయాలన్నారు. ఏ పథకానికి అర్హత ఉంటే ఆ పథకానికి దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. తమకు కేటాయించిన రోజునే కాకుండా గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఆరు గ్యారంటీలతో పాటు ఏదైనా ఇతర సమస్యలపై దరఖాస్తులు ఇచ్చినా తీసుకోవాలని సూచించారు. ఆర్డీవో రాజేంద్రకుమార్, ఏసీపీ కిరణ్‌కుమార్, డీఆర్డీవో చందర్‌నాయక్, మెప్మా పీడీ రాజేందర్, ఏడీఏ ప్రదీప్‌కుమార్, డీఎల్‌పీవో నాగరాజు, ఏపీడీ సంజీవ్‌కుమార్, తహసీల్దార్ రాజేందర్, ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, సీఐలు కృష్ణ, సైదా, వివిధ మండలాలకు చెందిన వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎంపీడీవో గోపిబాబు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రజాపాలనా ఏర్పాట్లు, అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభల నిర్వహణకు తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో టీంలీడర్లుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో కుటుంబాల సంఖ్యను బట్టి ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించాలి



మోపాల్‌లో మాట్లాడుతున్న అధికారులు



జక్రాన్‌పల్లిలో..



జిల్లాకేంద్రంలో..



సిరికొండలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించాలని ప్రత్యేకాధికారి సంజీవ్‌కుమార్ పేర్కొన్నారు. మోపాల్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆయన మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం గురించి దిశానిర్దేశం చేశారు. అనంతరం సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజాపాలనను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా గ్రామాల్లో ప్రచారం కల్పించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతిఒక్కరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో లింగం, తహసీల్దార్ ఖాజా కుత్బుద్దీన్, డీటీ మునీరుద్దీన్, ఎంపీవో మహ్మద్ ఇక్బాల్, ఏవో రవీందర్, పీఆర్ ఏఈ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలో..

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ విమల అధ్యక్షతన ప్రజా పాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ తిరుమల ప్రసాద్ పాల్గొని, మాట్లాడారు. మండలంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్కరి దరఖాస్తును తిరస్కరించకూడదని తెలిపారు. ప్రజలకు అవసరమైన కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ ఖలీం, ఎంపీడీవో బ్రహ్మనందం, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఎస్సై తిరుపతి పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ మండలంలో..

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ అనిరుద్, ఎంపీడీవో మల్లేష్ 'ప్రజాపాలన'పై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. జెడ్పీటీసీ సుమలత, గోపాల్ రెడ్డి, ఎంపీపీ అనూష ప్రేమ్‌దాస్ నాయక్, వైస్‌ఎంపీపీ అన్నం సాయిలు, ఎంపీవో మధురిమ పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలనపై పంచాయతీ కార్యదర్శులకు అధికారులకు బుధవారం ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. అర్హులైన వారు సంబంధిత పథకాల కోసం దరఖాస్తులు అందించాలన్నారు. తహసీల్దార్ రవీందర్‌రావు, పీఆర్ ఏఈ హైమద్ హుస్సేన్, ఎమ్మార్ఐ గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల షెడ్యూల్..

28న జగదాంబ తండా, కుర్దుల్‌పేట్, పోతునూర్, సర్పల్లితండా, 29న గోప్యానాయక్ తండా, పాకాల, గోప్య తండా, వర్షన్ తండా, 30న జంగిలోడి తండా, నర్సింగ్‌పల్లి, గడ్డమీది తండా, సర్పంచ్ తండా, వచ్చే నెల 2న దుప్య తండా, పందిమడుగు, మెట్టుమర్రి తండా, ముషీర్‌నగర్, 3న చీమన్‌పల్లి, తాటిపల్లి, కొండాపూర్, తూంపల్లి, 4న హుస్సేన్‌నగర్, తాళ్లరామడుగు, చిన్నవాల్గోట్, పెద్దవాల్గోట్, 5న న్యావనంది, రావుట్ల, మైలారం, సిరికొండ, 6న కొండూర్, గడ్కోల్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: మండలంలోని దేవనగర్ క్యాంప్, దేవుపల్లి క్యాంప్, నాకాతండా, వెస్లీనగర్ తండ గ్రామాల్లో నేడు ప్రజాపాలనా గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు తెలిపారు. ఆయా గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పంచాయతీ సిబ్బంది బుధవారం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు అందజేశారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఖలీల్‌వాడి: పెండింగ్‌లో ఉన్న ఎండీఎం(మధ్యాహ్న భోజన పథకం) బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదలచేయాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి పేర్కొన్నారు. నగరంలోని బుధవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండీఎం కార్మికులకు గత ఐదు నెలల నుంచి బిల్లులు, వేతనాలు రావడం లేదని, వెంటనే వాటిని విడుదల చేయాలన్నారు. లేదంటే సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడతామన్నారు. నాయకులు బాలరాజు, నాగలక్ష్మి, సత్యనారాయణ, బాబాయి, లావణ్య పాల్గొన్నారు.



ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



నిజామాబాద్ సిటీ: నగరంలోని నాందేవ్‌వాడలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. నాందేవ్‌వాడకు చెందిన లాబీశెట్టి శ్రీనివాస్(గురుస్వామి), లాబీశెట్టి శ్రీకాంత్ (గంట స్వామి) నివాసంలో గురుస్వామి బల్యపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో పడిపూజను నిర్వహించారు. అయ్యప్ప స్వామి 18 మెట్లను పూలతో అలంకరించి, అయ్యప్ప, గణపతి, కుమారస్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి, పూజలు చేశారు. ఆగమయ్య, రాజు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దత్త జయంతి వేడుకలు



నిజామాబాద్ సిటీ: నగర శివారులోని మల్లారం శ్రీదత్త నిర్మలాశ్రమాలయంలో దత్త జయంతి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఈనెలా 20 నుంచి 27 వరకు దత్త జయంతి సందర్భంగా ఎనిమిది రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. చివరిరోజు మందిరంలో గురుపూజ, మధుకరి అన్నదాన కార్యక్రమం, కలశ ప్రసాద వితరణ చేశారు. శ్రీ దత్త ఉపాసకులు, ఆలయ వ్యవస్థాపకుడు సాంబయ్య శాస్త్రీ, శ్రీకాంత్ శాస్త్రీ తదితరులు ఉన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి



సమీక్షలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారాయణ

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే 'ప్రజాపాలన' కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మున్సిపల్, పోలీస్ అధికారులను ఆదేశించారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ధన్‌పాల్, మున్సిపల్ కమిషనర్ మంద మకరందుతో కలిసి ప్రజాపాలన కార్యక్రమంపై సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్బన్ నియోజకవర్గంలో ప్రజలకు 6 గ్యారంటీ పథకాలపై అధికారులు అవగాహనా కల్పించి, సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇతర సమస్యల కోసం ప్రజలు వస్తే జనరల్ కౌంటర్‌లో ఫిర్యాదు చేసేలా చూడాలన్నారు. కోవిడ్‌కు గురికాకుండా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి రావాలన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హులైనా వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు, ఉద్యోగులు కృషి చేయాల్సిందేనని అన్నారు. ఏసీపీ కిరణ్‌కుమార్, సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

న్యూ అంబేద్కర్ భవనంలో మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ప్రజాపాలన కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు , సిబ్బంది తమకు కేటాయించిన కౌంటర్లలో బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించలన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. మున్సిపల్ డీఈఈ, డీఈ, అధికారులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

దత్తాశ్రమంలో ఎమ్మెల్యే పూజలు



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలోగల దత్తాశ్రమంలో బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయం అభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. నాయకులు అమృతాపూర్ గంగాధర్, శేఖర్‌గౌడ్, ముప్ప గంగారెడ్డి, వాసు, ధర్మాగౌడ్, శ్యాంసన్ పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర



సిరికొండ:మండల కేంద్రంలో అయోధ్య రాములవారి అక్షింతల శోభాయాత్రను బుధవారం వైభవంగా నిర్వహించారు. లొంక రామలింగేశ్వర స్వామి గ్రామాలయం నుండి పురవీధుల్లో మేళతాళాలతో శోభాయాత్ర నిర్వహించారు. సుహాసినులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. సర్పంచ్ రాజారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, వీడీసీ చైర్మన్ సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కలిగోట్ గ్రామంలో..



జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామంలో బుధవారం అయోధ్య రాములోరి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ చేతనరెడ్డి, ఉపసర్పంచ్ నాయిక రాజు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న రథోత్సవం



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలో బుధవారం మల్లన్న రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం మల్లన్న ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ రిత్విక్, ఎంపీటీసీ గంగారెడ్డి, వీడీసీ ప్రతినిధులు బాజన్న, గంగాధర్‌గౌడ్, అజయ్, వంశీ, మోహన్, రాకేష్, వినీత్, నల్లన్న, నరేష్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	70	100	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	70	100	దోసకాయ	20	40
దొండకాయ	50	80	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	40	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,250	వెండి (కిలో)	77,600
22 క్యారెట్స్	58,321		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-2: డంకీ(హిందీ) 9.30, 4.15, 10.30; హాయ్ నాన్న(తెలుగు) 7.25
- స్క్రీన్-3: సలార్(తెలుగు) 9.25, 12.45, 4.05, 7.25, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: సలార్(తెలుగు) 8.00, 11.35, 3.10, 6.45, 10.20
- స్క్రీన్-2: సలార్(తెలుగు) 8.30, 12.05, 3.40, 7.15, 10.50
- స్క్రీన్-3: సలార్(తెలుగు) 6.40, 11.00; ఆక్వామెన్2(ఇంగ్లీష్-3డీ)-10.15,8.15; హాయ్ నాన్న(తెలుగు)-1.00; యానిమల్(తెలుగు)-4.15
- స్క్రీన్-4: డంకీ(హిందీ) 9.20, 12.40, 4.00, 7.20, 10.40

- దేవి: సలార్(తెలుగు)
- నటరాజ్: యానిమల్(హిందీ)
- లలితామహల్: సలార్(తెలుగు)
- విజయ్: సలార్(తెలుగు)